సంపుటి :02 సంచిక :193 పేజీలు :06

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం24, సెప్టెంబర్ 2025




## ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

05



# అగ్రి అధికారి కమాల్ !

- జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో 'షాడో' లీలలు
- ఇండెంట్లలో చక్రం తిప్పుతున్న అధికారి
- మండల స్థాయిలో ఏవోలను ప్రభావితం చేస్తున్న వైనం..
- రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయంటూ వారితో ఇండెంట్ల తయారీ
- ఆగ్రోస్ ఏజెన్సీలకు ఇష్టారీతిన యూరియా కేటాయింపులు
- ప్రతి 20 టన్నులకు రూ.5 వేల చొప్పున వసూలు
- రైతులకు ఎక్కువ ధరకు యూరియా విక్రయిస్తున్న ఏజెన్సీలు

02

ప్రస్తుతం రాష్ట్రమంతటా యూరియా సంక్షోభం నెలకొన్నది. రైతులు యూరియా కోసం కుటుంబ సమేతంగా క్యూలైన్లలో నించోవాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. అదును దాటుతుండటంతో ఎలాగైనా యూరియా దక్కించుకోవాలనే పట్టింపుతో ఉన్నారు. ఇదే పరిస్థితి ప్రస్తుతం హనుమకొండ జిల్లాలోనూ ఉంది. రైతుల అవసరాన్ని అదునుగా తీసుకుని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి సొమ్ము చేసుకుంటున్నాడు. అలాట్‌మెంట్ విషయంలో తనకు లంచం ఇచ్చిన ఆగ్రోస్ ఏజెన్సీ(రైతు సేవా కేంద్రం)లకు యూరియా అందేలా చూస్తున్నాడు. మండలాల వారీగా మండల వ్యవసాయ అధికారులు ప్రతిపాదించే ఇండెంట్లపైనా సదరు అధికారి తన ప్రభావం చూపిస్తున్నాడు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందంటూ తనకు నచ్చిన ఇండెంట్ సిద్ధం చేస్తున్నాడు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి(డీఏవో)తో సంతకం చేయిస్తున్నాడు. అనంతరం ఆ దస్త్రాలు కలెక్టర్ చెంతకు వెళ్లి ఆమోదం పొందుతున్నాయి. ఈ మొత్తం ప్రక్రియలో రైతు మోసపోతున్నాడు. ఆగ్రోస్ ఏజెన్సీల నుంచి ఎక్కువ ధరకు యూరియా కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. మొత్తానికి ఈ డీఏవో షాడో అధికారి యూరియా దందా చేస్తూ, ఆగ్రోస్ ఏజెన్సీలు, ఇతరులు లాభాపడేలా చేస్తూ, రైతు జేబులకు చిల్లుపడేలా చేస్తున్నాడు. - అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## ఏసీపీ ఆఫీస్ ను తనిఖీ చేసిన సీపీ

వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ పోలీస్ డివిజనల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ కు ఏఎస్పీ శుభం పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సీపీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఏసీపీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు ఏసీపీ స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, కేసుల స్థితి గతులపై ఏఎస్పీని అడిగి తెలుసుకున్నారు.

- అక్షరదర్బార్, వరంగల్

03

## 71 మంది మావోయిస్టుల లొంగుబాటు

వీరిలో 30మందిపై రూ.64 లక్షల రివార్డు

02



## రెండు నెలల పసికందు మృతి

ఎంజీఎం ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

04



02

## బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న మంత్రి, మేయర్, కమిషనర్

# బతుకమ్మ వేడుకలు

## - పాల్గొన్న మంత్రి, మేయర్, కమిషనర్


అక్షరదర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఆవరణలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మహిళా కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.



# 1,258 మంది బదిలీ వర్కర్ల కొలువుల క్రమబద్ధీకరణ

అక్షరదర్బార్, హైదరాబాద్: సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరీ – 1 ఉద్యోగులుగా క్రమబద్ధీకరిస్తూ బుధవారం యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా 1,258 మంది బదిలీ వర్కర్ల ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయి. బదిలీ వర్కర్లుగా పనిచేసి, 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ క్రమబద్ధీకరణకు అర్హులని తెలిపింది. తాజా ఉత్తర్వులు 2024 డిసెంబర్ 31 నాటికి లేదా అంతకు ముందు సర్వీసు చేసినవారికే వర్తిస్తాయని స్పష్టం చేసింది. రామగుండం–2 ఏరియాలో 303 మందికి, భూపాలపల్లిలో 250 మందికి, శ్రీరాంపూర్లో 241 మందికి, రామగుండం–3, అడ్రియాలలో 167 మందికి, రామగుండం–1లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పొరేట్ లో 21 మందికి, కొత్తగూడెంలో 20 మందికి, మణుగూరులో 19 మందికి, బెల్లంపల్లిలో 11 మందికి, ఇల్లెందులో ఆరుగురు ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయి.





# అగ్రి అధికారి 'కమాల్'!

## జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో 'షాడో' లీలలు

- ఇండెంట్లలో చక్రం తిప్పుతున్న అధికారి
- మండల స్థాయిలో ఏవోలను ప్రభావితం చేస్తున్న వైనం..
- రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయంటూ వారితో ఇండెంట్ల తయారీ
- ఆగ్రోస్ ఏజెన్సీలకు ఇష్టారీతిన యూరియా కేటాయింపులు
- ప్రతి 20 టన్నులకు రూ.5 వేల చొప్పున వసూలు
- రైతులకు ఎక్కువ ధరకు యూరియా విక్రయిస్తున్న ఏజెన్సీలు

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :** ప్రస్తుతం రాష్ట్రమంతటా యూరియా సంక్షోభం నెలకొన్నది. రైతులు యూరియా కోసం కుటుంబ సమేతంగా క్యూలైన్లలో నించోవాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. అదును దాటుతుండటంతో ఎలాగైనా యూరియా దక్కించుకోవాలనే పట్టింపుతో ఉన్నారు. ఇదే పరిస్థితి ప్రస్తుతం హనుమకొండ జిల్లాలోనూ ఉంది. రైతుల అవసరాన్ని అదునుగా తీసుకుని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి సొమ్ముచేసుకుంటున్నాడు. అలాట్‌మెంట్ విషయంలో తనకు లంచం ఇచ్చిన ఆగ్రోస్ ఏజెన్సీ(రైతు సేవా కేంద్రం)లకు యూరియా అందేలా చూస్తున్నాడు. మండలాల వారీగా మండల వ్యవసాయ అధికారులు ప్రతిపాదించే ఇండెంట్లపైనా సదరు అధికారి తన ప్రభావం చూపిస్తున్నాడు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందంటూ తనకు నచ్చిన ఇండెంట్ సిద్ధం చేస్తున్నాడు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి(డీఏవో)తో సంతకం చేయిస్తున్నాడు. అనంతరం ఆ దస్త్రాలు కలెక్టర్ చెంతకు వెళ్లి ఆమోదం పొందుతున్నాయి. ఈ మొత్తం ప్రక్రియలో రైతు మోసపోతున్నాడు. ఆగ్రోస్ ఏజెన్సీల నుంచి ఎక్కువ ధరకు యూరియా కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. మొత్తానికి ఈ డీఏవో షాడో అధికారి యూరియా దందా చేస్తూ, ఆగ్రోస్ ఏజెన్సీలు, ఇతరులు లాభపడేలా చేస్తూ, రైతు జేబులకు చిల్లుపడేలా చేస్తున్నాడు.

### - దందా ఎలాగంటే..

సాధారణంగా ప్రభుత్వాల నుంచి వంద యూరియా బస్తాలు వస్తే 60 బస్తాలు మార్క్‌ఫెడ్‌కు, 40 బస్తాలు డీలర్లకు వెళ్తాయి. మార్క్‌ఫెడ్‌కు వెళ్లే యూరియా వ్యవసాయశాఖ ద్వారా పీఏసీఎస్‌లు, ఆగ్రోస్ ఏజెన్సీలు, ఓడీసీఎంఎస్‌లకు వెళ్తుంది. అలా వెళ్లిన యూరియా రైతులకు టోకెన్ల ద్వారా పంపిణీ జరుగుతుంది. ఈ పద్ధతిలో ఒక్కసారి అలాట్‌మెంట్ జరిగితే ప్రభుత్వమే ఆయా సంస్థలకు ఉచితంగా రవాణా సౌకర్యం సైతం కల్పిస్తుంది. ఆగ్రోస్ ఏజెన్సీల విషయానికొస్తే ఒక మండలంలో ఒకటి రెండు అగ్రో ఏజెన్సీలకు మాత్రమే ఉచిత రవాణా సౌకర్యం ఉంటుంది. ఈ సౌకర్యం ఉన్న ఆగ్రోస్ ఏజెన్సీలు కచ్చితంగా వ్యవసాయశాఖ జారీ చేసిన టోకెన్లతోనే రైతులకు యూరియా సరఫరా చేయాల్సి ఉంటుంది. ఫ్రీ రవాణా లేని అగ్రో ఏజెన్సీలు మాత్రం టోకెన్స్‌తో సంబంధం లేదు. దీంతో ఆయా ఏజెన్సీ నిర్వాహకులు ఎక్కువ ధరకు రైతులకు యూరియా విక్రయిస్తున్నారు. సాధారణంగా ఒక బస్తా (45 కిలోలు) యూరియా ధర మార్కెట్‌లో రూ.266 ఉండగా, ఆ ఏజెన్సీలు ఒక్కో బస్తాను రూ.300 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంతా ఒక్కో రైతు ఒక్కో బస్తాకు అదనంగా రూ.34 వరకు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### - 20 టన్నులకు రూ.5 వేలు లంచం..

**ఉదాహరణకు ఉచిత రవాణా సౌకర్యం లేని ఒక ఆగ్రోస్ ఏజెన్సీకి 20 టన్నుల (సుమారు 440 బస్తాలు) యూరియా సరఫరా అయిందంటే, ఆ ఏజెన్సీ నిర్వాహకులు అధిక ధరకు రైతుల కు యూరియా విక్రయించి రూ.15,000 వర కు అదనంగా ఆర్జిస్తున్నారు. ఇలా ఒక ఏజెన్సీ లో కేవలం 20 టన్నులకు రూ.15వేలు అదనంగా వసూలు చేస్తుంటే, ఇక జిల్లా వ్యా ప్తంగా ఎన్ని ఏజెన్సీలు ఉంటాయో, ఎంత మేరకు అదనపు వసూళ్లు జరుగు తున్నాయో అర్థం చేసుకోవచ్చు. సాధార ణంగా ఒక మండలానికి ఎంత యూరియా అవసరం ఉన్నదనేది మండల వ్యవసాయ అధికారులు (ఏవోలు) నిర్ణయిస్తారు. ఆ మేరకు జిల్లా వ్యవసాయశాఖకు ఇండెంట్ పంపిస్తారు. కానీ, ఒక మండలం నుంచి ఎంత ఇండెంట్ ఉండాలనేది జిల్లా వ్యవసాయశాఖ అధికారి కార్యాలయానికి చెందిన అధికారి నిర్ణయి స్తున్నాడు. ఏవోలు అడిగితే రాజకీ యపరమైన ఒత్తిళ్లని చెప్పకొస్తున్నా డు. కొన్నిసార్లయితే అసలు ఏవోలు ఇండెంట్ పెట్టకపోయినా, సదరు అధికారే చొరవ తీసుకుని ఇండెంట్ పెట్టిస్తున్నాడు. అలా ఒక్కో ఆగ్రోస్ ఏజెన్సీ నుంచి 20 టన్నులకు రూ.5 వేల చొప్పన వసూలు చేస్తున్నాడు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉందంటే ఫ్రీ రవాణా సౌకర్యం ఉన్న ఆగ్రోస్ ఏజెన్సీలకు 20 టన్నులు యూరియా సరఫరా అయితే, ఫ్రీ రవాణా సౌకర్యం లేని అగ్రో ఏజెన్సీలకు వంద టన్నుల యూరియా సరఫరా అవుతుంది. సదరు అగ్రి అధికారి ఒక్క ఆగ్రోస్ ఏజెన్సీల నుంచే కాకుండా పీఏసీలు, ఓడీసీఎంఎస్ ల నుంచి కూడా డబ్బు ఆశిస్తున్నట్లు తెలిసింది. డీఏవో ఆఫీస్ లో అన్నీ తానై వ్యవహరిస్తున్న ఈ షాడో అధికారి వ్యవహారంపై కలెక్టర్ స్పందించి సరిదిద్దితే బాగుంటుందని రైతులు కోరుతున్నారు.**



# 71 మంది మావోయిస్టుల లొంగుబాటు

## - వీరిలో 30మందిపై రూ.64 లక్షల రివార్డు

అక్షరదర్బార్, దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లో బుధవారం 71 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ తెలిపిన వివరాల ప్రకారం.. మావోయిస్టు పార్టీలో కొందరి వేధింపులు, వెట్టిచాకిరీకి తాళలేక 50మంది పురుషులు, 21మంది మహిళలు జన జీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. దీంతో దంతెవాడ ఎస్పీ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉందని ఎస్పీ తెలిపారు. వీరంతా గతంలో అనేక విధ్వంసక సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీ హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు వివరించారు.



# నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ను పరామర్శించిన వెలిశాల గౌడ సంఘం

అక్షర దర్బార్, టేకుమట్ల: బి.ఆర్.ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఆయన సతీమణి ఇటీవల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో గాయాలపాలయ్యారు. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ వెలిశాల గౌడ సంఘం సభ్యులు వారికి ధైర్యం చెప్పి పరామర్శించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, పోశాల చంద్రమౌళి గౌడ్, పల్లెర్ల పోషాలు గౌడ్, పైడిపల్లి కిరణ్ గౌడ్, జోర్దార్ విలేకరి పోశాల నరేష్ గౌడ్, కోలా తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొని రామకృష్ణ దంపతుల త్వరితగతి కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండల మహిళా సమాఖ్య భవనంలో ఎస్‌బిఐ సహకారంతో, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ మారపల్లి క్రాంతికుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ మాట్లాడుతూ, సైబర్ మోసాలకు గురికావద్దని, అపరిచితులకు బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 1930 నంబర్ ద్వారా 24 గంటల్లో రక్షణ పొందవచ్చని తెలిపారు. అలాగే, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా ద్వారా కుటుంబాల రక్షణను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతుల పూజలు



అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని దుర్గామాత ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వెలంగదుల శంకరయ్య–సుజాత దంపతులు ఆలయానికి చేయించిన మకర తోరణాన్ని మాజీ ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులకు అందజేశారు. అదే విధంగా, భూపాలపల్లి మంజూరునగర్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో కూడా గండ్ర దంపతులు పాల్గొని అమ్మవారికి అభిషేకం, అర్చన, చండీ పారాయణం నిర్వహించారు.



# నర్సంపేటలో అభివృద్ధి అధోగతి

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
- చెన్నారావుపేటలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగుర వేయాలని పిలుపు



అక్షరదర్బార్,చెన్నారావుపేట: నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి అధోగతి పాలైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు.మార్పులో భాగంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా దొంతి మాధవ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి అథోగతి పాలైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ్యునిగా నేను స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పిటిసిలు గెలిపించుకోవడంతో పాటు చెన్నారావుపేట మండల సమగ్ర అభివృద్ధికి ఒక విజన్ తో ప్రణాళిక బద్ధంగా పనిచేసినట్లు తెలిపారు. మండలంలోని అనేక గిరిజన తండాలు, గ్రామాలకు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, రైతువేదికలు, హెల్త్ సబ్ సెంటర్స్ లాంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాల మౌలిక వసతులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక నిధులతో చెన్నా రావుపేట మండలంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాములు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవతో ఎస్ డిఎఫ్ నిధుల తీసుకువస్తే గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దు చేయడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గంలో దాడులు, దౌర్జన్యాలు కబ్జాలు, కమిషన్లు కేసులు, కార్ల కాన్వాయ్ తప్ప అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలను అందించే పథకం తీసుకువస్తే నా పైన కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టారని విమర్శించారు. నేను తీసుకువచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆ నిధులతోనే కొత్త జీవోలు తీసుకువస్తున్నారని ఎద్దేవా చేశారు.

## యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

రైతులకు యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని యూరియా బస్తాల కోసం చిన్నపిల్లలు, మహిళలు, రైతులను నెలల తరబడి క్యూలైన్ లో నిలబడడం చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి చెన్నారావుపేట మండల పై గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, సొసైటీ చైర్మన్లు చింతకింది వంశీ, మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, భూక్య శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచులు కుండె మల్లయ్య, పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, హంస విజయరామరాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీపీ ఆఫీస్ ను తనిఖీ చేసిన సీపీ



అక్షరదర్బార్, వరంగల్: వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ పోలీస్ డివిజినల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ కు ఏఎస్పీ శుభం పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సీపీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఏసీపీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు ఏసీపీ స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, కేసుల స్థితి గతులపై ఏఎస్పీని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమాతో పాటు ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అభాగ్యురాలికి ఆర్థిక సాయం



అక్షర దర్బార్,(నూగూరు) వెంకటాపురం : మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన పెద్దల రమణ ఆర్థిక సమస్యలు మరోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతోంది. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండలం కార్యదర్శి బట్ట నాగేందర్ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు సోలం సుధాకర్, సోలం ఓంపతి, పోడం సురేష్, బంద రాము, గగ్గూరి రమేష్, బట్ట నారాయణ, పొనగంటి కృష్ణారావు, దర్రాజు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ మడికొండ శీనును సన్మానించిన సోదా..



అక్షర దర్బార్, పరకాల: ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా డాక్టర్ మడికొండ శ్రీను నియామకమైన సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ మడికొండ శ్రీనును శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సోద రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మడికొండ శీను ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు.



# ప్రభుత్వ భూముల్లో ఆదివాసులకు హక్కులు కల్పించాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం మండలంలోని భోదాపురం (జి) గ్రామంలోని సర్వే నెంబర్ 38 లో ప్రభుత్వ భూములకు ఆదివాసి రైతులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉపతహసిల్దార్ మీనగు మహేందర్ కు రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులను కుట్రలు కుతంత్రాలు చేస్తూ ఆదివాసీల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ, ఆదివాసి చట్టాలను చేస్తూ నిర్వీర్యం చేస్తూ ఆదివాసులను జీవన మరణ పోరాటంలోకి నెట్టివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బోదాపురం (జి) సర్వే నెంబర్ 38 లోని ప్రభుత్వ భూములు ఆదివాసి రైతులు గత 20 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటుంటే ఆ భూములపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు అక్రమ చొరబాటు దారులు కారని ఫారెస్ట్ అధికారులు గమనించాలని అన్నారు.ఆదివాసి రైతులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, నాయకులు కంతి చంద్రరావు,చింత సమ్మయ్య, పోడెం సత్తిబాబు, ఇరుప శ్రీనివాసరావు,పోడెం నవజీవన్ బాబు,సోడి కృష్ణ,కంతి ప్రశాంత్,కట్టం సూరయ్య, కారం సురేష్,తెల్లం ఆనంద్ కుమార్, రేగా నాగేశ్వరరావు,ఆదివాసి రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరెడ్డిపేట గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి



అక్షర దర్బార్,టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ లభించలేదని MRPS జిల్లా నాయకుడు దూడపాక శ్రీనివాస్ మాదిగ అన్నారు. “దశాబ్దాలుగా మా గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడం రాజకీయ దగా కాదా? మేము రాజకీయ పదవులు అనుభవించడానికి అర్హులు కాదా? ఓటు వేసే యంత్రాలుగానే కాకుండా పరిపాలనలో భాగస్వాములమవ్వాలని, ఈసారైనా రాఘవరెడ్డిపేట గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని అధికారులు తేల్చాలి” అని ఆయన డిమాండ్ చేశారు.




# నానో యూరియా ఫ్లెక్సీల ఆవిష్కరణ..

అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎమ్మెల్యే పరకాల రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో నానో యూరియా పై రైతులకు అవగాహన ఫ్లెక్సీలను రైతు వేదికలోబుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల ఏడిఏ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నానో యూరియా పంటలపై వాడుకోవాలని, వరిలో రెండో దఫగా వాడాలని, దీనివలన నేల ఆరోగ్యం బాగుంటుందని, నేల కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎరువుల డీలర్లు లక్ష్మణ్, శివాజీ, రమేష్, శ్రీమన్నారాయణ, రైతులు పాల్గొన్నారు.



# నవాబుపేటలో పోషణ్ మాస ఉత్సవాలు

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం అంగన్వాడీ టీచర్స్ వెంకటరమణ, రాజేశ్వరి ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సూపర్వైజర్ జయప్రద సమతుల్య పౌష్టికాహారం, ఆకుకూరలు, పండ్లు, పాలు, కూరగాయలు, చిరుధాన్యాలు కలిపి భోజనం చేయడం వల్ల పోషకాహార లోపం, జబ్బులు నివారించవచ్చని వివరించారు. అలాగే, పంచదార, ఉప్పు, ఆయిల్ తక్కువగా తీసుకోవాలన్న సూచన ఇచ్చారు. కార్యక్రమంలో ఇద్దరు గర్భవతులకు సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించగా, ర్యాలీ ద్వారా పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని గ్రామ సెక్రెటరీ నాగరాజు అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ మహిళలు, కిశోర బాలికల దృష్టిని ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రతిభ, రజిత టీచర్స్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం జూకల్ గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కవి–రచయిత మ్యాదరి సునీల్ ఆధ్వర్యంలో, నిట్ ప్రొఫెసర్ కూనిశెట్టి సుబ్బారావు దంపతుల సహకారంతో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వారి కోడలు ఉషారాణి జన్మదినం మరియు మనువరాలు శృతి ఉద్యోగంలో చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని, గ్రామంలోని 25 మంది నిరుపేదలకు బుధవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ప్రతి వ్యక్తికి 10 కిలోల బియ్యం, ఒక నూనె ప్యాకెట్, ఒక గోధుమ పిండి ప్యాకెట్ అందజేయడం జరిగింది. మొత్తం 25 మందికి సుమారు 20,000 రూపాయల విలువ చేసే సరుకులు ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు సంతోష్, లక్ష్మీ విద్యానికేతన్ ప్రాధానోపాధ్యాయులు తరాల జనార్దన్ పాల్గొన్నారు. చేయూత ఫౌండర్ మ్యాదరి సునీల్ మాట్లాడుతూ, ఇంత గొప్ప అవకాశం జూకల్ గ్రామానికి అందించిన కూనిశెట్టి సుబ్బారావు కుటుంబాన్ని గ్రామ ప్రజలు అభినందించినట్లు తెలిపారు.





# సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

## : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షర దర్బార్, భూపాలపల్లి : సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం భూపాలపల్లి కృష్ణ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో, సింగరేణి వర్క్ పీపుల్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధ్యమవుతుందని తెలిపారు. క్రీడలపై దృష్టి పెడితే ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారి నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. భూపాలపల్లి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్‌లో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను అభినందించారు.తర్వాత వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, అడిషనల్ ఎస్పీ నరేష్ నాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గతేడాది లాంటి గొడవలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# రాయపర్తి పీహెచ్ సీలో చిల్డ్రన్స్ హెల్త్ స్క్రీనింగ్



అక్షర దర్బార్, పరకాల: సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా నడికుడా మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రత్యేక చిన్నపిల్లలా హెల్త్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ అనూహ్యలు పాల్గొన్నారు.హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల తో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ వైద్య నిపుణులను ఎం జి ఎం వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు మహిళలకు సంబంధిత పలు వైద్య సేవలు అందించబడినవి. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ నేతలు..



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణం తొమ్మిదవ వార్డు మాజీ కౌన్సిలర్, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి వాణిశ్రీ పూర్ణచారి దంపతుల ఆధ్వర్యంలో స్వర్ణకార సంఘం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో డా. పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ఎడ్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,కొలనుపాక భద్రయ్య, మార్త బిక్షపతి, గోగుల రాజిరెడ్డి, మేకల రాజ వీరు, పాలకుర్తి తిరుపతి సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరారిలో ఉన్న నిందితులు అరెస్ట్

అక్షర దర్బార్, శాయంపేట: ఇల్లు రిజిస్ట్రేషన్ చేయకుండా భయానా డబ్బులు తీసుకొని మోసం చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అని శాయంపేట ఎస్ఐ జె. పరమేశ్వర్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, శాయంపేట గ్రామానికి చెందిన మామిడి సదాశివ, సదానందం, శ్రీదేవి అనే ముగ్గురు, అవసరాల కోసం శాయంపేటలో ఉన్న ఇంటిని అమ్మాలని నిర్ణయించుకున్నారు. దాని విలువ రూ.41,25,000 గా నిర్ణయించినప్పటికీ, అదే గ్రామానికి చెందిన బాల్నే తిలక్ బాబు భయానా 15 లక్షల రూపాయలను పెద్దల సమక్షంలో ఇచ్చాడు. మిగతా డబ్బులు రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడానికి అగ్రిమెంట్ చేసినప్పటికీ, నిందితులు బయానా డబ్బులు ఇవ్వకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారు.ఈ సంఘటన కారణంగా బాల్నే తిలక్ బాబు గుండెపోటుతో మృతి చెందాడు. భార్య బాల్నే కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల్లో మామిడి శ్రీదేవిని అదుపులోకి తీసుకోగా, మిగతా ఇద్దరిని హైదరాబాద్‌లో పట్టుకొని, పరకాల కోర్టులో హాజరుపర్చారు. అదే సమయంలో, పై ముగ్గురిపై మరో చీటింగ్ కేసు కూడా నమోదు చేశారు. శాయంపేట గ్రామానికి చెందిన పురాణం రాజేందర్, ఆన్‌లైన్ పెట్టుబడి ద్వారా రెట్టింపు లాభం వస్తుందని మోసం చేయబడ్డారని ఫిర్యాదు చేశారు.

# భూపాలపల్లిలో టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభ

**హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి, సెప్టెంబర్ 24 (అక్షర దర్బార్): భూపాలపల్లి మంజూరునగర్ ఇల్లందు క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, జిల్లా నాయకుడు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులు సమాచారం సేకరించడంలో న్యాయంగా, ధైర్యంగా వ్యవహరించి, సత్యాన్వేషణలో ఎప్పుడూ ముందుండాలని సూచించారు.







# హోమ్లీ పేకాట గుట్టు రట్టు

- **దేవరాంపల్లిలో ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్**
- **4 సెల్ ఫోన్లు రూ. 20,040 నగదు స్వాధీనం**

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో హోమ్లీ పేకాట గుట్టు రట్టు అయ్యింది. దేవరాంపల్లి లోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట స్థావరం ఏర్పాటు చేసి పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో కాటారం, గారెపల్లి గ్రామాలకు చెందిన శ్రీనివాస్, రమేష్, కొండంపేట గ్రామానికి చెందిన రాజేశ్వర్,వేంకటేశ్వర్, మహాదేవపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణలు పట్టుబడ్డట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ వెల్లడించారు. వారి వద్ద నుండీ నాలుగు సెల్ ఫోన్లె తో పాటు రూ. 20,040ల నగదుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా గత కొన్నాళ్లుగా కాటారం మండలకేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో జోర్దార్ హోమ్లీ పేకాట నడుస్తున్న తీరుపై గతంలో అక్షర దర్బార్ వరుస కథనాలు వెలువడించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీస్ యంత్రాంగం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన తీరు అక్షర దర్బార్ కథనాలకు ఊతమిచ్చినట్లు అయింది. అయితే దేవరాంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో నిత్యం పేకాట ఆడిపిస్తున్నట్లుగా తెలుస్తుండగా అతడి సమాచారం గొప్యంగా ఉంచుతున్నారని మండలవ్యాప్తంగా చర్చ జరుగుతుంది.





గారెపల్లిలో జోర్దార్

హోమ్లీ పేకాట..!

- ఓ ప్రముఖ వ్యక్తి పెంట్ హౌస్ పై బాజాప్త పేకాట
- లక్షల్లో జరుగుతున్న పేకాట జూదం
- డీఎస్పీ కార్యాలయానికి కూతవేటులోనే తతంగం
- అంతా మామూలేనన్నట్లుగా సాగుతున్న వైనం

అక్షరదర్బార్, కాటారం: కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా హోమ్లీ పేకాట మహమ్మారి రాజ్యమేలుతున్నది. సాంప్రదాయ ఇండ్ల పేరుతో కొందరు ప్రముఖ వ్యక్తులు అసాంఘిక కార్యకలాపానికి పాల్పడుతున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. ఆ చుట్టూ పరిసర ప్రాంతమంతా కుటుంబ నేపథ్యాలు కాగా ఆ కాలనీ లోనే నివసిస్తున్న ఓ వ్యక్తి తన కన్నింగ్ మెంటాలిటీని ప్రదర్శిస్తూ పేకాట స్థావరాన్ని ఏర్పాటుచేసిన తీరు అమోఘమనే చెప్పుకోవచ్చు. ఈ స్థావరాన్ని ఏర్పాటు చేసినందుకు గానూ సదరు వ్యక్తి కేటు పేరుతో సకల సౌకర్యాలు కల్పించి రోజుకి వేలల్లో కమీషన్ తీసుకుంటున్నట్లుగా సమాచారం. ఇదంతా ఎక్కడో జనావాస ప్రపంచానికి దూరం అనుకుంటే మన పొరపాటే దర్జాగా కాటారం పోలీస్ స్టేషన్ కు పక్క వీధిలోనే జరుగుతున్న ఈ తతంగం బాహ్య ప్రపంచాన్ని ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.

- రోజుకూ కేటు రూ. 40 వేల పైమాటే

అధికార పార్టీలో పేరున్న వ్యక్తిగా విరాజిల్లుతున్న సదరు వ్యక్తికీ అధికారులతో ధనాభావ సంబంధం ఈ మధ్యలో ఏర్పడింది. ఈ నేపథ్యంలో బిడీ, గుడీ అనే తేడా లేకుండా తనకు కలిసి వచ్చిన ప్రతీ పనుల్లో పెట్టుబడులు పెట్టడం అందులో లాభాలు తీసుకోవడం ఆయన గారి వంతయింది. ఈ క్రమంలో ఏమనుకున్నాడో ఆ ఆదాయం సరిపోవట్లేదని అనుకున్నాడో ఏమో ఏకంగా తన ఇంటినే పేకాట క్లబ్ గా మార్చుకున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ అవుతున్నది. దీంతో స్థానిక డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యం పెంచుకుని సుమారు పది మందితో అన్ ఆఫీషియల్ పేకాట క్లబ్ ను ఏర్పాటు చేసుకున్నట్లుగా సమాచారం. ఇందులో ఆడే ఓ సభ్యుడు సుమారు రూ.50 వేలు తెస్తుండడా మొత్తంగా ఒకే రోజు పది లక్షల ఆట నడుస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఒక్కో ఆటకు సదరు కేటుగారు రూ. 2 వేలు తీసుకుంటుండగా ఒక్కరోజు 20 ఆటలు ఆడిపించి సుమారు రూ.40 వేలు తీసుకుంటున్నట్లుగా సమాచారం.

- వైఫల్యం చెందిన నిఘా యంత్రాంగం..?

గారెపల్లి కేంద్రంగా గత కొన్నాళ్లుగా సాంప్రదాయ ఇండ్ల పేరుతో పేకాట నడుస్తుండగా నిఘా పెట్టాల్సిన వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాలక్షేపం కోసం ఇండ్లల్లో ఆడితే తమకు నచ్చిన రీతిలో బెదిరించే వ్యవస్థ కాస్తా అదే బడా బాబుల ఇండ్లల్లో పేకాట క్లబ్బుల్లా నడిపిస్తున్న తీరుపై మిన్నకుండి పోతున్న వైనం ప్రశ్నార్థకమవుతున్నది. కాగా హోమ్లీ పేకాట తతంగంపై 'అక్షరదర్బార్' సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ మేము అందుబాటులో లేమని, మరోసారి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం అగమ్య గోచర కొసమెరుపు.

అక్షర దర్బార్
04 Sep 2025 - Page 5
https://www.aksharadarbar.com/epaper/clip/17976

# రెండు నెలల పసికందు మృతి

**- ఎంజీఎం ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన**

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో 2 నెలల పసికందు మృతి చెందింది. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తుండగా ప్రాణాలు కోల్పోయింది. దీంతో కుటుంబం సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన పసికందును 3 రోజుల క్రితం ఎంజీఎంకు తల్లిదండ్రులు తీసుకువచ్చారు. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తుండగా కరెంట్ పోవడంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని వారు ఆరోపిస్తున్నారు.

# పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

- **ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహా మూర్తి**
- **జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : ములుగు జిల్లాలో పంచాయతీ కార్యదర్శులుగా నియమితులై నాలుగేళ్లు పూర్తయిన వారికీ క్రమబద్ధీకరణ చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ కు బుధవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మెమోరాండం అందజేశారు. జిల్లాలో వివిధ పంచాయతీ ల్లో జేపీఎస్ లుగా పని చేస్తూ ప్రొబిషనరి పీరియడ్ పూర్తి చేసుకున్నారని కలెక్టర్ కు ఆయన వివరించారు.ప్రొబిషనరి పీరియడ్ పూర్తి చేసుకున్న వారు జిల్లాలో 30 మంది ఉన్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ కాకపోవడం వల్ల నష్టపోతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే పంచాయతీ కార్యదర్శులకు సరైన వేతనాలు లేక శ్రమ దోపిడీకి గురి అవుతున్నట్లు తెలిపారు.తెలంగాణ గ్రామ అభివృద్ధి లో పంచాయతీ కార్యదర్శులే కీలకం అన్నారు. ఇటీవలే కాలంలో హన్మకొండ,యద్రాద్రి భువనగిరి జిల్లాల్లో జేపీఎస్ లను, రెగ్యులర్ చేసినట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గత ప్రభుత్వ తప్పుడు విధానాల కారణంగా వారికీ అన్యాయం జరిగిందని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలనీ కోరినట్టు తెలియపరిచారు. గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయించాలని,అరకొర కేటాయింపుల కారణంగా తమ జీతాలను కూడా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకుకి ఖర్చు చేస్తున్నారని తెలియజేసారు. చాలి చాలని జీతాలతో కాలం వెళ్ల దిస్తున్నారని అన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ స్పందించి రెగ్యులైజేషన్ కు సంబందించిన అన్ని పనులు సత్వరమే పూర్తి చేయాలనీ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ని ఆదేశించినారని, ప్రొభిషనరి కాలం పూర్తి చేసుకున్న వారందరిని త్వరలోనే క్రమ బద్దికరణ ప్రక్రియ చెప్పడతామని హామీ ఇచ్చినట్టు నర్సింహా మూర్తి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఇర్ప బాబు,గోపాల్, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
- **వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమన్వయ సమావేశం**




అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు, డీఆర్డీఏ, వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం ( ఖరీఫ్ సీజన్) 2025-26 ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు, టెంట్, వాటర్, తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5నాటికల్లా అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపోయే గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్, డీఆర్డీవో మేన శ్రీను, డీవీవో రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్, ఎఫ్ సీఐ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, డీసీవో సంజీవరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915